తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 36 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: తెలంగాణ శుక్రవారం 6-09-2023 వెల: 5/రూ -

# ఏఐకి 'ఫ్యూచర్' సిటీనే: సీఎం రేవంత్‌రెడ్డి

## ఫ్యూచర్ సిటీని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- ఇందులో ఎదురయ్యే సవాళ్లను స్వీకరిస్తూనే భవిష్యత్తును సృష్టిస్తాం
- నాస్కామ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ ఫ్రేమ్‌వర్క్ అమలు
- తెలంగాణ గ్లోబల్ ఏఐ సదస్సును ప్రారంభించిన సీఎం
- పరిశ్రమల ఏర్పాటుకు హైదరాబాద్‌తో సరిపోలే నగరమేదీ దేశంలో లేదనివెల్లడి
- ఫ్యూచర్ సిటీలోని 200 ఎకరాల్లో ఏఐ సిటీ ఏర్పాటు: శ్రీధర్‌బాబు



2లో

హైదరాబాద్: సాంకేతిక రంగంలో అత్యుత్తమ ఆవిష్కరణగా చెప్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు - ఏఐ) టెక్నాలజీకి హైదరాబాద్‌ను కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. పరిశ్రమల ఏర్పాటుకు హైదరాబాద్‌తో సరిపోలే నగరమేదీ దేశంలో లేదని అన్నారు. ఈ నేపథ్యంలోనే ఏఐ రంగంలో హైదరాబాద్ కేంద్రంగా భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నట్లు తెలిపారు.


# భద్రాద్రి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టులు హతం
- కరకగూడెం అడవుల్లో ఎదురు కాల్పులు
- మృతుల్లో డివిజినల్ కమిటీ సభ్యుడు లచ్చన్న
- గాయపడిన ఇద్దరు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు

భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా.. ఇద్దరు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం, ములుగు జిల్లా తాడ్వాయిల సరిహద్దు అడవుల్లో మావో యిస్టులు సంచరిస్తున్నట్టు గ్రేహౌండ్స్ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో వారు బుధవారం సాయంత్రం నుంచి ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున మావోయిస్టులు ఉన్న కరకగూడెం మండలం రఘునాథపాలెం సమీపంలో ని నీలాద్రిగుట్టను గుర్తించారు. వెంటనే అదనపు బలగాలను అడవుల్లోకి రప్పించారు.



2లో



## భారీ వర్షాలకు నిండిన సింగూర్ జలాశయం..

- రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.
- ఈ యేడు సాగుకు డోకా లేదన్న మంత్రి

సింగూర్ సెప్టెంబర్ 05 ,డైలీ రిపోర్ట్ : వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరులోకి

2లో

## 6,000 పోస్టులతో మరో డీఎస్సీ: భట్టి విక్రమార్క

- పది రోజుల్లో డీఎస్సీ ఫలితాలు
- ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్
- గురుపూజోత్సవ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 150 మంది టీచర్లకు పురస్కారం



## మరమ్మతులకు తక్షణమే టెండర్లు

- వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, ప్రాజెక్టులకు అత్యవసర మరమ్మతులు
- 1,800 లస్కర్ల నియామకానికి ఆర్థికశాఖ అనుమతి కోరండి: మంత్రి ఉత్తమ్

2లో



# బుడమేరుతో బండి కష్టాలు



- షెడ్డులకు క్యూ కడుతున్న వాహనాలు..
- బీమా వర్తించదంటున్న కంపెనీలు
- అర్జెంట్ అంటే కుదరదంటున్న మెకానిక్‌లు
- బైకైతే వేలల్లో... కారైతే లక్షల్లో ఖర్చు
- తలలు పట్టుకుంటున్న వాహన యజమానులు

'అన్నా... నా బండి రిపేర్ చేయ్యాలి. అర్జెంటు అన్నా. ఇది లేకపోతే ఉద్యోగమే లేదు.' 'ఇప్పుడు కాదన్నా. కనీసం 10 రోజులు పడుతుంది. చాలా బళ్లు ఉన్నాయి.' ఇది ఇప్పుడు బెజవాడ నగరంలో మెకానిక్‌లకు, బైక్ యజమానులకు మధ్య జరుగుతున్న సంభాషణ. ముంచెత్తిన వరదలో వేలాది బైకులు రెండు మూడు రోజుల పాటు నానాయి. దీంతో ద్విచక్ర వాహనాలు స్టార్ట్ కావట్లేదు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి నగరంలోని మెకానిక్‌ల వద్దకు వందలాది మంది తమ ద్విచక్ర వాహనాలు తీసుకొస్తున్నారు.

2లో



## ఎమ్మెల్యే రాసలీలలు?

- సత్యవేడు ఎమ్మెల్యే అరాచకాలు
- పార్టీలో మహిళా కార్యకర్తకు ఆదిమూలం లైంగిక వేధింపులు
- అర్ధరాత్రి ఫోన్లు, మెసేజ్‌లతో బెదిరింపులు
- కుటుంబాన్ని చంపేస్తానని లైంగికదాడి
- పెన్ కెమెరాతో వీడియో విడుదల చేసిన బాధితురాలు
- హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో వివరాల వెల్లడి
- ఎమ్మెల్యేపై సస్పెన్షన్ విధిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం



# భారీ వర్షాలకు నిండిన సింగూర్ జలాశయం..

భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో సింగూర్ ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యానికి నీటిమట్టం చేరుకోవడంతో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సింగూరు జలాశయానికి వరద ఉధృతి పెరుగుతుండడంతో ప్రాజెక్టు 4,6 నంబర్ల రెండు గేట్లను 1.50 మీటర్ల పైకెత్తి 16284 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 28.555 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో జెన్ కో ద్వారా 2822 క్యూసెక్కులు, రెండు గేట్ల ద్వారా 16284 క్యూసెక్కుల నీటిని మొత్తం 19106 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్టు నిండు కోవడం వలన ఆయకట్టు రైతంగానికి ఏడు రెండు పంటల సాగుకు ఢోకా ఉండదని అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టని చేరుకొని జలకళ సంతరించుకోవడం సంతోషకరమన్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి భారీగా వరదనీరు వస్తుండడంతో దిగువకు నీరు వదిలామన్నారు. ప్రాజెక్టు దిగువన ఉన్న మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సింగూరు నిండుకుండల మారడంతో ఈ ప్రాంతమంతా సాగునీటితో సస్యశ్యామలం కానుందన్నారు. అనంతరం ప్రాజెక్టు సమీపంలోని టూరిజం పార్కును సందర్శించారు. పార్కులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు. అనంతరం బస్వాపూర్ మోడల్ స్కూల్లో సందర్శించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని ఆయన అన్నారు.నిర్మాణంలో ఉన్న మోడల్ స్కూల్ వసతి గృహాన్ని మంత్రి పరిశీలించారు . పనులు వేగంగా పూర్తి కావడం లేదని కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి , మంత్రి గారి దృష్టికి తెచ్చారు. నూతన వసతి గృహంలో అసంపూర్తిగా ఉన్న పనులు నాణ్యత పాటించి వేగవంతంగా, పూర్తి చేయాలని అధికారులను మంత్రివర్యులు ఆదేశించారు . ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు కె. ధర్మ, సి,ఈ, భీమ్ ఇఇ, నాగరాజు డీఈఈ , ఆర్ డి ఓ పాండు,స్థానిక ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## 6,000 పోస్టులతో మరో డీఎస్సీ: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: మరో ఆరు వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలో డీఎస్సీ వేయబోతున్నట్టు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని 17,862 ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు జీవో జారీ చేసినట్టు వెల్లడించారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో గురుపూజ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భట్టి మాట్లాడుతూ, ప్రగతిశీల సమాజ నిర్మాణంలో టీచర్లది కీలకపాత్ర అని కొనియాడారు. 2007లో ఆంగ్ల మాధ్యమ బోధనపై విమర్శలు వచ్చినా, టీచర్లు సహకరించారని భట్టి గుర్తు చేశారు. ప్రపంచంతో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు.

## మరమ్మతులకు తక్షణమే టెండర్లు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: భారీవర్షాలు, వరదలతో దెబ్బతిన్న చెరువుల కట్టలు, కాల్వలు, ఇతర ప్రాజెక్టుల పునరుద్ధరణకు తక్షణమే స్వల్పకాలిక టెండర్లు ఆహ్వానించాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పనులకు పరిపాలనాపర అనుమతులను అత్యవసరంగా జారీ చేసి శుక్రవారం ఉదయం నాటికి ఆన్‌లైన్‌లో టెండర్లను పొందుపర్చాలని సూచించారు.

# ఏఐకి 'ఫ్యూచర్' సిటీనే: సీఎం రేవంత్‌రెడ్డి




(మొదటి పేజీ తరువాయి)

ఏఐని ప్రోత్సహించే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరిస్తూనే భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని భారత్ సరిగా అనుసరించలేక పోయిందని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో రెండురోజుల పాటు జరిగే 'తెలంగాణ గ్లోబల్ ఏఐ సదస్సు'ను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొత్తగా నిర్మితమయ్యే ఫ్యూచర్ సిటీని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతామని, అందులో నిపుణులు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. 'తెలంగాణ ఏఐ మిషన్', నాస్కామ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలు లేకుండా సమాజంలో ఏ మార్పూ సాధ్యం కాదని చెప్పారు. రైలు ఇంజిన్, విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపం మారిపోగా.. కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ వంటి ఆవిష్కరణలు ప్రపంచ గతిని మార్చడంలో కీలకపాత్ర పోషించాయని అన్నారు. టీవీ, కంప్యూటర్, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్లు చూడటం మన తరం చేసుకున్న అదృష్టమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఏఐ లాంటి కొత్త టెక్నాలజీ వచ్చిన సమయంలో.. ఓ వైపు జీవితం మెరుగు పడుతుందనే ఆశ ఉండగా, మరోవైపు ఉద్యోగ భద్రత ఉండదనే భయం కూడా సహజంగానే ఉత్పన్నమవుతోందన్నారు. కానీ ఏఐ టెక్నాలజీని ప్రోత్సహించడంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదని సీఎం స్పష్టం చేశారు.

**200 ఎకరాల్లో ఏఐ సిటీ: శ్రీధర్‌బాబు**

తెలంగాణ రాష్ట్రం ఏటా 11.3 శాతం వృద్ధిరేటుతో ముందుకు సాగుతూ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని 176 బిలియన్ డాలర్లకు చేర్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చెప్పారు. త్వరలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఏఐ పరిశోధన, అభివృద్ధి కేంద్రంగా 200 ఎకరాల విస్తీర్ణంలో ఏఐ సిటీని తీర్చిదిద్దుతామని తెలిపారు. ఏఐ సిటీ నూతన ఆవిష్కరణలకు పుట్టినిల్లుగా నిలుస్తుందని, స్కూల్ ఆఫ్ ఏఐ ఎక్సలెన్స్‌ను కూడా ప్రారంభిస్తామని అన్నారు. ఏఐ ఆధారిత కంపెనీల కోసం తాత్కాలికంగా శంషాబాద్‌లోని ప్రపంచ వాణిజ్య కేంద్రంలో రెండు లక్షల చదరపు అడుగుల్లో అన్ని వసతులు కల్పిస్తామని మంత్రి చెప్పారు. 'ఏఐ ఆధారిత తెలంగాణ'లక్ష్యాల సాధన దిశగా ప్రైవేటురంగ సంస్థలు, విద్యా సంస్థలు, దిగ్గజ టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు, లాభాపేక్ష లేని సంస్థలతో 26 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ ఒప్పందాల్లో కంప్యూటింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎక్సలెన్స్ కేంద్రం, స్కిల్లింగ్, ఇంపాక్ట్ అసెస్‌మెంట్, స్టార్టప్ ఇన్నొవేషన్, జనరేటివ్ ఏఐ, పరిశోధన సహకారం, డేటా అన్నోటేషన్ రంగాలకు సంబంధించినివి ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. ఏఐ ద్వారా తెలంగాణను ప్రపంచ మేధోశక్తి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ప్రణాళికలు పటిష్టంగా రూపొందిస్తున్నామని చెప్పారు.

ఏఐ రంగంలో కొత్తగా ఆవిష్కరణలు, కొత్త యాప్‌లు అత్యంత కీలకమని నాస్కామ్ మాజీ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఏఐపై పాఠాలు, పరిశోధనలకు వాణిజ్య రూపం ఇవ్వడం, ఏఐలో కొత్త మార్కెట్‌ను సృష్టించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. ఐటీ రంగ ప్రముఖులు రాబిన్, వరప్రసాద్‌రెడ్డి, అశోక్ స్వామినాథన్‌తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి లంకా, ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తదితరులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బుడమేరుతో బండి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడ శివారు ప్రాంతాల్లోని అజిత్‌సింగ్ నగర్, రాజరాజేశ్వరి పేట, జక్కంపూడి కాలనీ తదితర ప్రాంతాల నుంచి బైకులు తీసుకుని నగరంలోని బీఆర్‌టీఎస్ రోడ్డు, ఏలూరు రోడ్డు, మాచవరం, గుణదల తదితర ప్రాంతాల్లోని మెకానిక్‌ల వద్దకు వస్తున్నారు. ఒక్కసారిగా వందలాది బైకులు మరమ్మతుకు రావడంతో మెకానిక్‌లు తమవల్ల కాదంటూ చేతులెత్తేస్తున్నారు. నగరంలోని మెకానిక్ షాపులన్నీ పార్కింగ్ ప్రదేశాలను తలపిస్తున్నాయి. ఇక్కడకు వస్తున్న వాహన యజమానుల్లో ఒక్కొక్కరిదీ ఒక్కోరకమైన కష్టం.

కార్లదీ ఇదే పరిస్థితివరద బీభత్సానికి కార్లూ భారీగా పాడయ్యాయి. ఐదారు అడుగుల మేర బుడమేరు వరద నీరు రావడతో మొత్తం కార్లు మునిగిపోయి కదలకుండా ఆగిపోయాయి. బుధవారం వరద నీరు తగ్గడంతో వాటిని స్టార్ట్ చేసేందుకు యజమానులు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. దీంతో నగరంలోని కార్ల షోరూమ్‌ల వద్దకు యజమానులు క్యూ కడుతున్నారు. 'ఇప్పటికిప్పుడు అంటే కుదరదు. మరో రెండు రోజులు పడుతుంది. సర్వీసింగ్ సెంటర్లు ఖాళీ లేవు. గురు, శుక్రవారాలకు సరిపడా కార్లు ఇప్పటికే ఉన్నాయి. ఆ తర్వాత వినాయకచవితి, ఆదివారం సెలవు. సోమవారం అయితే తీసుకొచ్చి చేస్తాం' అంటూ సర్వీసింగ్ సెంటర్ల యజమానులు చెపుతున్నారు. ప్రకృతి విపత్తు కావడంతో ఇన్సూరెన్స్ వర్తించబోదని, నీటిలో రెండు, మూడు రోజుల తడిచిన కారు షోరూమ్‌కు వస్తే ఇంజిన్, బ్రేక్ డ్రమ్, వైరింగ్ సిస్టమ్ మొదలు కొని సీట్లు, ఆడియో సిస్టమ్ వరకూ అన్నీ పరిశీలించి రిపేరీ చేయడం లేదా మార్చడం తప్పదంటున్నారు. కనీసం రూ.లక్ష నుంచి రూ.రెండున్నర లక్షల వరకూ ఖర్చయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. బుడమేరు వరదకు విజయవాడలో కనీసం మూడు వేలకు పైగా కార్లు నీటిలో చిక్కుకు పోయాయని సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారి ముత్యాల అనిల్ కుమార్ చెప్పారు. భరించలేక యజ మానులు విక్రయిం చేందుకు వస్తున్నారని అన్నారు.

## ఎమ్మెల్యే రాసలీలలు?

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాసలీల లు వెలుగులోకి వచ్చాయి. పార్టీలో పని చేసే మహిళా కార్యకర్త ఫోన్ నంబర్ తీసుకుని అర్ధరాత్రి ఫోన్లు, మెసేజ్‌లతో బెదిరించినట్టు బాధితురాలు హైదరాబాద్‌లో గురువారం మీడియా సమావేశంలో వెల్లడించింది. తిరుపతిలో హోటల్‌కు తీసుకెళ్లి లైంగిక దాడి చేసినట్టు చెప్పింది. ఎవరికైనా చెబితే కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించినట్టు ఆరోపించింది. మూడుసార్లు లైంగిక దాడి జరుపడంతో పెన్ కెమెరా వినియోగించి వీడియో విడుదల చేసినట్టు చెప్పింది. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలంపై లైంగికదాడి ఆరోపణలు రావడంతో టీడీపీ అధిష్ఠానం వెంటనే స్పందించింది. బాధితురాలు మీడియా సమావేశం పెట్టిన కొన్ని గంటల్లోనే ఎమ్మెల్యే ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెం డ్ చేస్తూ ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌రావు నిర్ణయం తీసుకున్నారు.చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో 2014లో కోనేటి ఆదిమూలం వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆదిమూలాన్ని 2024లో వైసీపీ అధిష్ఠానం తిరుపతి నుంచి పోటీ చేయాలని సూచించగా ఆయన అంగీకరించలేదు. దీంతో వైసీపీకి రాజీనామా చేసి సత్యవేడు నుంచి ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## భద్రాద్రి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)



మొత్తంగా 150 మంది వర కు పోలీసులు బృందాలుగా ఏర్పడి ఏరియా డామినేషన్ మొదలెట్టారు. ఈ క్రమంలో ఉదయం 6:45 గంటలకు ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. అడవుల్లోంచి వస్తున్న భారీ శబ్దాలు, కాల్పుల మోతలు విని సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందారు. ఈ కాల్పుల్లో భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామ రాజు (బీకే-ఏఎస్ఆర్) డివిజన్ కమిటీకి చెందిన ఆరుగురు మావోయిస్టులు చనిపోయినట్టు భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ వెల్లడించారు. మృతుల్లో నలుగురు పురుష లు, ఇద్దరు మహిళలు ఉన్నారు. ఘటనాస్థలం నుంచి రెండు ఏకే 47, ఒక్కో ఎస్ఎల్ఆర్, 303 రైఫిల్, పిస్టల్‌తోపా టు తూటాలు, కిట్‌బ్యాగులు లభించినట్టు ఎస్పీ తెలిపా రు. ఈ కాల్పుల నుంచి మావోయిస్టు మాసయ్య తప్పించుకున్నట్టు తమకు సమాచారముందని, అతని కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని వెల్లడించారు. కరకగూడెం ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన ఆరుగురు మావోయిస్టులు మణుగూరు%-%పాల్వంచ ఏరియాలో లోకల్ గెరిల్లా స్క్వాడ్‌గా (ఎల్‌జీఎస్) పనిచేస్తున్నారు. వీరిలో బీకే%-%ఏఎస్ఆర్ డివిజన్ కమిటీ మెంబర్‌గా కొనసాగుతున్న లచ్చన్న అలియాస్ కుంజా వీరన్న (42) స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా గొల్లపల్లి మండలం రాయిగూడెం గ్రామం. 2000 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలో చేరిన లచ్చన్న అంచెలంచెలుగా ఎదిగాడు. ఈ కాల్పుల్లో చనిపోయిన పూనెం లక్కే (29) అలియాస్ తులసి (సీజీ, బీజాపూర్ జిల్లా, గంగ్లూర్ (గ్రామంఈ) లచ్చన్న భార్యగా ప్రచారం జరుగుతోంది. ఈమె 2005లో మావోయిస్టు పార్టీలో చేరింది. తెలుగు రాష్ట్రాలకు చెందినవారు ఇద్దరు ఉన్నారు. వీరిలో అల్లూరి సీతారామరాజు జిల్లా యటపాక మండలం సంగంపాడుకు చెందిన కొవ్వాసి రాము(25) 2015లో పార్టీలో చేరాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామానికి చెందిన పొడియం కోసయ్య (21) అలియాస్ శుక్రు 2019లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. మిగిలిన ఇద్దరు కోసి, దుర్గేశ్ ఇటీవలే మావోయిస్టు పార్టీ సభ్యులుగా చేరారు. కరకగూడెం ఎన్‌కౌంటర్‌లో కానిస్టేబుళ్లు వంశీ, సందీప్‌లలో ఒకరికి పొట్టలో తూటా దూసుకుపోగా, మరొకరి కాలుకు గాయాలయ్యాయి. దీంతో వీరిద్దరిని భద్రాచలం ఆస్ప త్రికి తరలించారు. ఆపై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అవసరమైన శస్త్ర చికిత్సలు చేశారు. దీంతో వారికి ప్రాణాపాయం తప్పింది. ఉదయం 6:45 గంటలకు ఎన్‌కౌంటర్ జరగ్గా, ఎనిమిది గంటలకు బయటి ప్రపంచానికి తెలిసింది. 10:30 గంటలకు మృతుల ఫొటోలు, పేర్లు వెలుగులోకి వచ్చాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో తహసీల్దార్, ఎస్పీ రోహిత్‌రాజ్ ఘటనాస్థలికి వెళ్లారు. అయితే సాయంత్రం 6 గంటలకు మృతదేహాలను అడవి నుంచి బయటకు తీసుకొచ్చారు. మృతుల కుటుంబసభ్యులు, బంధువులు వచ్చే వరకు మృతదేహాలను మణుగూరు/భద్రాచలం ఆస్పత్రులకు తరలించనున్నారు. విప్లవ ద్రోహుల కారణంగానే ఎన్‌కౌంటర్ జరిగిందని మా వోయిస్టు పార్టీ బీకే %-%ఏఎస్ఆర్ కమిటీ కార్యదర్శి ఆజాద్ ప్రకటించారు.

## ఐదు రోజులైనా అదే యాతన


**పలు ప్రాంతాల్లో తొలగని బురద మేటలు**

**ముంపు సర్వేలో తమ పేర్లు రాయలేదంటూ బాధితుల ఆందోళన**

**ట్యాంకర్ల నీళ్లు సరిగా అందడం లేదని.. తాగునీటికీ ఇబ్బందని ఆవేదన**

**నీట మునిగి చెడిపోయిన కరెంటు మీటర్లు.. అందని విద్యుత్ సరఫరా**

ఖమ్మం: వరద వచ్చి ఐదు రోజులైనా ఖమ్మం జిల్లాలోని మున్నేరు పరీవాహక ప్రాంతాలు ఇంకా తేరుకోలేదు. బురద, దుర్వాసన ఓవైపు.. తాగడానికి, ఇతర అవసరాలకు నీళ్లు దొరకక మరోవైపు బాధితులు తీవ్రఅవస్థలు పడుతున్నారు. ఆర్థిక సాయం సర్వేలో.. తమ పేర్లు నమోదు చేయ లేదంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బురద తొలగింపు, పారిశుధ్య పనులు ఇంకెప్పుడు పూర్తవుతాయో తెలియడం లేదని వాపోతున్నారు. సుమారు 50 కాలనీల్లో బురద నిండిపోయి ఉంది. వాహనాలతో తొలగిస్తూనే ఉన్నా.. ఇంకా భారీగా పేరుకుపోయే కనిపిస్తోంది. ఇళ్లలో బాత్రూంలను వాడుకునే పరిస్థితి లేదు.



ఇళ్లను, సామగ్రిని శుభ్రం చేసుకుందామనుకునే వారికి తగినన్ని నీళ్ల అందడం లేదు. కొన్ని కాలనీలకే ట్యాంకర్ల ద్వారా నీళ్లు అందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. భోజనాల వేళ దాతలు ఇచ్చే తాగునీటి ప్యాకెట్లే తప్ప రక్షిత నీరు అందడం లేదని వాపోతున్నారు. వరద సమయంలో ఆస్పత్రులు, శుభకార్యాలు, పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు.. ఇళ్లకు తిరిగి వచ్చి అక్కడి

# వృత్తి విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి


**నేడు దేశంలో పెరుగుతున్న నిరుద్యోగాన్ని తొలగించాలంటే దేశంలోని యువతకు మళ్లీ వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచే కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

**యువత తమ కాళ్లపై తాము నిలబడేలా వృత్తి విద్యను విద్యా విధానంలో ప్రవేశపెట్టాలి.**

**యువతను ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థితికి తీసుకురావాలంటే వృత్తి విద్య ఆవశ్యకతను గుర్తించాలి**





**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో ఇచ్చోడ :** నేడు ఇచ్చోడ మండల కేంద్రంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ధర్మన్న విద్యార్థులతో కలిసి వివిధ వృత్తి పని వారు పనిచేస్తున్న క్షేత్రంలోకి వెళ్లి వాటి గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు అంతరించిపోతున్న చేతివృత్తులు ఒకప్పుడు రాజ్యమేలాయి ప్రతి ఒక్క వస్తువు చేతులతోనే తయారు చేసేవారు,అందువల్ల తయారైన ప్రతి వస్తువు గట్టిగా ధృడంగా ఉండేవి మానవ నాగరికత కుల వృత్తులపై ఆధారపడి ఉండేది. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతీది కుల వృత్తులతో అవినావ సంబంధం ఏర్పరచుకుని ఉండేది. ప్రధానంగా కమ్మరి, కుమ్మరి,కంసాలి,వడ్ల,చాకలి,మేర, ,వడ్రంగులు,స్వర్ణకారులు మంగళి,ఎడ్ల బండ్లు నడిపేవారు.ఇలా వీటికి అధిక ప్రాధాన్యత కలిగి ఒకప్పుడు ఒక వెలుగు వెలిగినవి.కానీ నేడు రెడిమెడ్ దెబ్బకు కుల వృత్తులు కుదేలై తమకు వారసత్వంగా వచ్చిన కులవృత్తులను వదిలి కన్నీటిని ఆపుకుంటూ ఇతర పనుల్లో చేరి తమ బ్రతుకుబండి సాగిస్తున్నారు.నూతన నాగరికత వలన మానవ సంబంధాలు తగ్గి మనిషి సంపాదన కోసం అధిక సమయం కేటాయించడం వలన ఆత్మీయతను కోల్పోతున్నారు.ఒకప్పుడు గ్రామాలలో కమ్మరి కొలిమి వద్ద, వడ్రంగి వద్ద, వాగుల వద్ద, మంగలి (రజక) వారి వద్ద, కుమ్మరి పని వద్ద ప్రజలు తమ వస్తువుల కోసం వెళ్లి కబుర్లు





చెప్పుకుంటూ కాలక్షేపం చేసేవారు. అక్కడ వారు తమ అవసరాల కోసమే వెళ్ళినా అందరితో ఆప్యాయంగా మాట్లాడుకుంటూ మంచి చెడు విశ్లేసిస్తు ఆనందంగా ఉండేవారు. కానీ నేడు పల్లెల్లో అలాంటి దృశ్యాలు కనపడవు. ఏ కుల వృత్తి వారైనా వారిని కుల వృత్తితో కాకుండా మామ, బావ, చెల్లి, అక్కా, అంటూ పిలుచుకుంటూ సొంత మనుషుల్లా ఉండేవారు. నాటి కాలంలో మనతో పాటుగా అందరూ బాగుండాలి, అందరం కలిసి ఉండాలని పేద దనిక తేడా ఉండవద్దు ఒక కులం మరో కులంతో చిన్న పెద్ద తేడాలు ఉండొద్దు అనుకునే కావచ్చు. శుభకార్యాలకు, మంచికి, చెడుకు కుల వృత్తుల వారికి పనులు అప్పజెప్పే వారు.

## మైనారిటీ స్కూల్లో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక టి.ఏం.ఆర్. ఎస్.& కాలేజ్ లో ప్రిన్సిపాల్ యూనిస్ సలీం ఆధ్వర్యంలో....డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా... ఉపాధ్యాయ దినోత్సవం తో పాటు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించబడింది..మొదటగా ఉదయం స్కూల్ ప్రారంభం నుండి ...ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు ప్రిన్సిపాల్ గా,ఉపాధ్యాయులుగా,లెక్చరర్ లుగా ఇతర అన్ని విభాగాల్లో బాధ్యతలు చేపట్టారు.అనంతరం పలువురు ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా.. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రాజలింగం హాజరయి మాట్లాడుతూ...తల్లి తండ్రుల తరువాత ఈ ప్రపంచం లో అతి ముఖ్యమైన వారు గురువు...తల్లి తండ్రులు జన్మ నిస్తే గురువు జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాడని దైవం ఎలా ఉంటుందో ఎవరికి తెలియదు కానీ గురువే దైవం యొక్క మార్గాన్ని చూపుతాడని...అన్నారు. మండల విద్యాధికారి ఉదయ్ రావ్ మాట్లాడుతూ... ఈ ప్రపంచంలో ఉపాధ్యాయుని పాత్ర వెల కట్టలేనిది అని..కాబట్టి మీరంతా ఉన్నత శిఖరాలని అధిరోహించి గురువులకు తల్లి తండ్రులకు గర్వ కారణంగా నిలవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఖదీర్ హైమధ్,జార్జ్ , విశ్రాంత ఉపాధ్యాయులు రఫీక్ సలీం, గుల్షన్ స్కూల్ ప్రిన్సిపల్ మదర్ రెజా, అకాడమిక్ కో ఆర్డినేటర్ హమీద్,ప్రమోద్ తది తరులు పాల్గొనడం జరిగింది. అనంతరం పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ యూనిస్ సలీం..తమ సిబ్బంది ఉపాధ్యాయులు, లెక్చరర్లతో కలిసి వేదికపై ఉన్న ముఖ్య అతిథితో పాటు మండల విద్యాధికారి ని, విశ్రాంత ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.




## మాజీ ఉప సర్పంచ్ విట్టలయ్య కు ఘన నివాళులు

**పటాన్చెరు సెప్టెంబర్ 5: డైలీ రిపోర్ట్ :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని ఘనాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన 11వ రోజులు సందర్భంగా శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని ఘనాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పటాన్చెరు నియోజకవర్గంలోని పలువురు శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా రాష్ట్ర దళిత విభాగం నాయకులు డప్పు రాజు, ఉప సర్పంచ్ జొన్నాడ దుర్గయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచు లు, పలువురు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలం సంగారెడ్డిలోని 36వ వార్డులో సంగారెడ్డి వెల్నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాంప్ నిర్వహించాడం జరిగింది ఈ యొక్క క్యాంప్ లో సుమారు 160 మంది పైగా పాల్గొని వివిధ రోగులకు ఈసీజీ , షుగర్ , బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించిడం జరిగింది. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే ఎక్కువ ఉన్నాయి వెల్నెస్ హాస్పిటల్ అన్ని సౌకర్యాలతో కలిగి ఉంది ప్రతి పేదవాడు వైద్యం చేయుచుకునే విదంగా ఉంటుంది రోగులకు ఎక్కువ సమస్యలు ఉన్నవారికి సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్ కి రెఫెర్ చేసి కావాల్సిన ట్రీట్మెంట్ అధిస్తాము... ఈ కార్యక్రమంలో 36వ వార్డ్ కౌంస్లేర్ సతెలి మాధురి ఉదయ్ భాస్కర్ , డాక్టర్స్ డా రఫి గారు , గంగిరి శ్రీనివాస్ , బాలరాజు , భాస్కర్ , రవి ,హాస్పిటల్ సిబ్బంది బిక్రమ్ , కార్తిక్ , అతీరా , కాజా రహ్మాత్ తదితరులు పాల్గొన్నారు

**ఇట్లు**

**శివరామకృష్ణజి మార్కెటింగ్ మేనేజర్**











## దొంగతనాలకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

### అరెస్టు చేసి రిమాండ్ పంపిన పోలీసులు.

### 18 మంది పోలీస్ సిబ్బందికి నగదు రివార్డు అందజేసిన సీఐ

**కొండాపూర్ సెప్టెంబర్ 5 డైలీ రిపోర్ట్:** వరుస దొంగతనాలు చేసే నిందితుడిని అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు పంపారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి సిఐ చంద్రయ్య మాట్లాడుతూ నిందితుడు సన్నిధి ఆంజనేయులు తండ్రి దుర్గయ్య వయసు 30 సంవత్సరాలు వృత్తి కూలితో పాటు తాపీ మేస్త్రి,గ్రామం కరక్కాయల గూడెం, హుజూర్నగర్ మండలం సూర్యాపేట జిల్లా. ఈ నిందితుడు ఫోన్ వాడకుండా పగలు తాళం వేసిన ఇళ్లను చూసి రాత్రిపూట ఆ ఇళ్లలో దొంగతనం చేసేవాడు.నిందుతుడు, రాత్రి సమయంలో అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో తాళం వేసిన ఇళ్ళను చూసి తాళం వేసిన ఇంటి తాళాలను ఇనుప రాడ్ సహాయం తో విరగగొట్టే, ఇంటిలోని విలువైన బంగారు, వెండి అబరణాలు మరియు నగదుని దోచుకుని పోతాడు. అలాగే రాత్రి సమయలో ఇంటి బయట పార్క్ చేసిన బైక్ లను దొంగతనము చేసి తీసుకుని పోరాడు. దొంగతనం చేసిన వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బులుని తన త్రాగుడుకు, విలాసాలకు ఖర్చు చేస్తాడన్నారు.సిఐ చంద్రయ్య ఎస్సై హరి శంకర్ గౌడ్ పోలీస్ సిబ్బంది, తన పై అధికారుల అద్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడైన సన్నిది ఆంజనేయులు అలియాస్ అంజి, ని మల్కాపూర్ చౌరస్తా రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తూ పట్టుకుని, అరెస్ట్ చేసి 2 221/2023, యు/ఎస్ ఈ సి 457, 380 ఐపీసి సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు. అతని నుండి 14.8 తులాల బంగారు అబరణాలును స్వాదీన పర్చుకోని రిమాండ్ కు పంపారు. ఈ సమావేశంలో ఎస్.ఐ లు శ్రీకాంత్, రాజేష్ నాయక్ సిబ్బంది రామకృష్ణ, శ్రీరామ్,నర్సిరెడ్డి, హెమ్ సింగ్,కృష్ణ,జగన్నాధం లు వున్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఉపాధ్యాయ దినోత్సవం





**అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో:** శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇచ్చోడ పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో కి పూల మాలలు వేసి విద్యార్థులే ఉపాధ్యాయులుగా పూజలు నిర్వహించారు.అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుల వేషంలో ఉన్న విద్యార్థులు వివిధ సబ్జెక్టుల వారీగా పాఠాలు బోధించారు. ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరిక తీర్చాలని బెదిరించాడు.. ఎమ్మెల్యే ఆదిమూలంపై చంద్రబాబుకు బాధితురాలి లేఖ

**సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం రాసలీలలకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే**



**సెప్టెంబర్ 05: స్టేట్ బ్యూరో (డైలీ రిపోర్ట్):** సత్యవేడు టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం రాసలీలలకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బాధితురాలు టీడీపీ చీఫ్, సీఎం చంద్రబాబుకు లేఖ రాసింది.ఎమ్మెల్యే ఆదిమూలం తనని వేధించాడని.. తన కోరిక తీర్చాలంటూ బెదిరించాడంటూ లేఖలో తెలిపింది. ఎమ్మెల్యే తనకు ఫోన్ చేసిన వాట్సప్ స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయట పెట్టింది.ఆదిమూలం వైసీపీలో ఉన్నప్పుడు తనకు వ్యతిరేకంగా పనిచేశానని కక్ష్యగట్టి ఇప్పుడు టీడీపీలోకి వచ్చాక తనపై అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లుగా బాధితురాలు లేఖలో వెల్లడించింది. అర్థరాత్రులు కూడా ఫోన్ చేసి తనను టార్చర్ చేస్తున్నాడని బాధితురాలు వాపోయింది. దీనిపై తన భర్త తనను నిలదీయగా విషయం మొత్తం చెప్పానని.. తన భర్త ఆదేశాల మేరకు ఎమ్మెల్యే రాసలీలలకు సంబంధించిన వీడియోలను రికార్డు చేసినట్లుగా బాధితురాలు లేఖలో వెల్లడించింది. ఈ ఘటనను సీరియస్ గా తీసుకుని ఎమ్మెల్యే ఆదిమూలంపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు వేడుకుంది.మరోవైపు ఈ ఘటనపై బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన పైన ఒత్తిడి తీసుకొచ్చి తనని లైంగిక దాడి చేసినట్లు బాధితురాలు ఫిర్యాదులో ఆరోపించింది. అయితే ఈ వీడియోపై టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం స్పందించారు. టీడీపీ నాయకులే తనపై కుట్ర చేశారంటూ ఆరోపించారు. ఆమెకు తనకు ఎలాంటి సంబంధం లేదని.. ఆ వీడియో మార్ఫింగ్ చేసినట్టు కనబడుతోందని తెలిపారు. తానేంటో తన నియోజకవర్గ ప్రజలకు తెలుసునని చెప్పారు



# రేవతి హై స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**శంకర్‌పల్లి: సెప్టెంబర్ 05: (డైలీ రిపోర్ట్):** మంచి విద్య ఎవరినైనా మార్చగలదు. సద్గురువు అన్నింటినీ మార్చగలడు. ఉపాధ్యాయులు మన జీవితాలపై ఎంతగానో ప్రభావం చూపుతారని కరస్పాండెంట్ శ్రీనివాస్ అన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రియమైన ఉపాధ్యాయుల కోసం తరగతి గదులను పూలమాలలతో అందంగా అలంకరించారు. పాఠశాల ఆడిటోరియంలో వినోద కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ రాజు.. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పై సంక్షిప్త ప్రసంగం చేసి ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను వివరించారు. టీచర్స్ డే సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ గా పదవ తరగతి విద్యార్థి తనీష్ గౌడ్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. తనీష్ గౌడ్ ను కరస్పాండెంట్, అకాడమిక్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొంతమంది విద్యార్థులు అందమైన ప్రసంగం కూడా చేశారు. విద్యార్థుల ప్రదర్శనను ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, చంద్రశేఖర్, పిటి గణేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు 2024కు ఎంపికైన వై పద్మ వెంకటేశ్వర్లు

**శంకర్‌పల్లి సెప్టెంబర్ 05: (డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న వై పద్మ వెంకటేశ్వర్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అందజేసే ఈ అవార్డుకు ఆమె ఎంపికయ్యారు. మండలం నుంచి ఈ అవార్డు దక్కించుకున్న ఏకైక ఉపాధ్యాయురాలుగా పద్మ నిలిచారు. గురువారం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ పాఠశాలలో పద్మను శాలువాతో ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు. 2014 – 15లో ఆమె బీఈడీ, 2022 – 24లో పీజీ పూర్తి చేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు పద్మ బోధనా నైపుణ్యాన్ని కొనియాడారు. గత 22 ఏళ్లుగా 1 నుండి 7వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులలో ఆమె 100 శాతం ఉత్తీర్ణత సాధించడం ఆమె అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుండి ప్రశంసలు అందుకున్నారు. కుటుంబ బాధ్యతల కారణంగా క్వారీ కార్మికులు, వ్యవసాయ కూలీలు స్థానికంగా చాలా మంది పిల్లలు చదువు మానేసినప్పటికీ, టీచర్ పద్మ.. తల్లిదండ్రులకు, విద్యార్థులకు అండగా నిలిచి వారికి సలహా, ప్రోత్సాహం ఇవ్వడంతో పాటు వారి విద్యను నిరంతరాయంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషించారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన పద్మకు ప్రధానోపాధ్యాయురాలు శాంతి, బోధనా సిబ్బంది అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ జీవన్, కారోబార్ రఫీ, రాజశ్రీ రాజేష్ గౌడ్, విజయలక్ష్మి, విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు, అక్షయపాత్ర బృందం పాల్గొన్నారు.






# నిర్లక్ష్యంగా చెత్త పారబోస్తున్న మున్సిపల్ అధికారుల తీరు మార్చుకోవాలి?

**శాశ్వత డంప్ యార్డ్ సమస్య పరిష్కారం చేసుకోలేక గ్రామాల ప్రజలను ఇబ్బందులు పెడతారా ?**

**కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పి.కృష్ణ**



**సంగారెడ్డి సెప్టెంబర్ 05 డైలీ రిపోర్ట్:** సంగారెడ్డి మున్సిపల్ చెత్తను ఫసల్ వాదీ గ్రామ పరిధిలో ఇష్టానుసారంగా నిర్లక్ష్యంగా పారబోస్తున్న మున్సిపల్ సిబ్బంది తమ తీరును మార్చుకోవడం లేదని, సంగారెడ్డి మున్సిపాలిటీకి ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కారం చేసుకోలేక పట్టణ శివారు గ్రామాల ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అని కులబ్ గూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పీ.కృష్ణ అన్నారు. చెత్త వేస్తున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు.వర్షాకాలం సిజనల్ వ్యాధులు ప్రబలించే అవకాశం ఉన్న నేపథ్యంలో చెత్త పారబోతను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఫసల్వాది గ్రామ ప్రజలతో పాటు పక్కనే ఉన్న డబల్ బెడ్ రూమ్ వసూలు, సదాశివనగర్ భస్తీ వసూలు, కీర్తి హాస్పిటల్ కి వచ్చే రోగులు, వారి బంధువులు, రోజు వారీ ప్రయాణికులు, కూలీలు, పశువుల కాపరులు అక్కడి నుండి వస్తున్న తీవ్ర దట్టమైన దుర్గంత భరితమైన వాసనతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు సంగారెడ్డి పట్టణాన్ని మాత్రమే పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశంతో పరిసర గ్రామాల ప్రాంతాల ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలతో మురుగు రూపంలో వ్యర్థాలు బయటకు వస్తున్నాయన్నారు. దీంతో కుక్కల బెడద కూడా తీవ్రమైందన్నారు. తక్షణమే మున్సిపల్ చెత్త పారబోత ఆపాలని డిమాండ్ చేశారు.

# ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతులు లేవు - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్

**ఉట్నూర్,ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలాలలో 163 BNSS (144 సెక్షన్) అమలు.**

**అనుమతులు లేకుండా సభలు ర్యాలీలు నిర్వహించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయి.**

**రేపు ఉట్నూర్,ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్ మండలాలలో బంద్ లేదు.**

అదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో: జైనూర్ సంఘటన దృష్ట్యా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎలాంటి సభలు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. అనుమతులు లేకుండా గుమిగూడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలియజేశారు. అదిలాబాద్ జిల్లా లోని అన్ని మండలాల నందు 163 %దీచీూా% సెక్షన్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని తెలిపారు. అన్ని మండలాలలో బంద్ ఉందంటూ ప్రచారం చేసిన, బంద్ చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రస్తుతం జైనూరు మండలం ప్రశాంత వాతావరణంలో ఉందని తెలిపారు. జైనూరు సంఘటన నందు కారకులపై కేసులు నమోదు చేయబడం జరిగిందని, దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలెవరు గుంపులు గుంపులుగా తిరగడం, అనవసరంగా బయటకు రావడం చేయరాదని తెలిపారు. ఉద్రిక్తతలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తగా చెక్పోస్టులను ఏర్పాటు చేసి ఇతరులను జైనూర్ లోనికి అనుమతించడం జరగదని తెలిపారు. ప్రజలందరూ సంయమనం పాటించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వదంతులు నమ్మవద్దని సూచించారు. సోషల్ మీడియా నందు వదంతులను వ్యాప్తి చేసే వారిపై, మరియు గ్రూప్ అడ్మిన్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



# ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలను భర్తీ చేయాలి

**సంగారెడ్డి సెప్టెంబర్ 05 (డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పోర్ట్ ఫోలియో జడ్జి డాక్టర్ రాధారాణి ను హైకోర్టులో కలిశారు. ఈ సందర్భంగా న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని, కోర్టులో పార్కింగ్ సమస్య పరిష్కరించాలని, ఆదనపు కోర్టుల మంజూరుకై మరియు ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలను భర్తీ చేయాలని వినతి పత్రం సమర్పించారు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరనికి కృషి చేస్తానని అన్నారు ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామోద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707